క్లుప్తంగా

ముమ్మరంగా వాహనాల తనిఖీ



ముసునూరు: అక్రమ మద్యం, నగదు తరలింపు నివారణకు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నామని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి, జిల్లా డెప్యూటీ లేబర్ కమిషనర్ పి.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలోని బృందం ముసునూరు, కాట్రేనిపాడు, గోపవరం, వలసపల్లి, నేలపాటివారికుంట తదితర కూడలి కేంద్రాల్లో సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. పలు సూచనలు చేశారు.

మోడల్ పోలింగ్ కేంద్రం పరిశీలన



నూజివీడు: పోలింగ్ స్టేషన్ వద్దకు వచ్చిన ఓటర్లు తమ ఓటు హక్కును ఎలా ఉపయోగించుకోవాలో తెలిపేందుకే మోడల్ పోలింగ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశామని నూజివీడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ వై. భవానీశంకరి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని పోలింగ్ స్టేషన్‌ను మోడల్ పోలింగ్‌స్టేషన్‌గా ఏర్పాటు చేయగా శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే వారికి, వృద్ధులు, చదువుకోని వారు ఓటు హక్కును ఉపయోగించుకునేటప్పుడు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే మోడల్ పోలింగ్ స్టేషన్ ద్వారా వారికి అవగాహన పెంచుతామన్నారు. సిబ్బంది సాయం తీసుకుని ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకటరామిరెడ్డి, పోలీస్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

సమర్థులైన వారిని ఎన్నుకోవాలి

మైలవరం: రాష్ట్రాన్ని, మన ప్రాంతాన్ని సమర్థవంతంగా పాలించే నాయకులను ఓటర్లు ఎన్నుకోవాలని రిటైర్డ్ డెప్యూటీ తహసీల్దార్ దునకా వరప్రసాద్ అన్నారు. మైలవరం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్, మోస్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో నైపుణ్య శిక్షణ పొందుతున్న మహిళలకు, యువతకు ఎన్నికలు, ఓటు వినియోగంపై శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మంచి నాయకులను ఎన్నుకునేందుకు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ప్రజల నాడి తెలిసిన నేత మేకా ప్రతాప్

- ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థులు
- ప్రతాప్ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

నూజివీడు: నూజివీడు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను వరుసగా మూడోసారి ఎగురవేసేందుకు ఆ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు నేతృత్వంలో నూతనోత్తేజంతో ముందుకు సాగుతున్నాయి. ఒకప్పుడు టీడీపీకి కంచుకోటగా ఉన్న నూజివీడును మేకా ప్రతాప్ అప్పారావు రాజకీయ రంగంలోకి దిగిన నాటి నుంచి తనకు కంచుకోటగా మలుచుకున్నారు. కాంగ్రెస్ తరఫున ఒకసారి, వైఎస్సార్ సీపీ తరఫున రెండు సార్లు గెలుపొందారు. వరుసగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించేందుకు పరుగులు తీస్తున్నారు. ఎలాగైనా నూజివీడును తమ ఖాతాలో వేసుకోవాలని టీడీపీ ప్రయత్నాలు చేస్తోంది. మేకా ప్రతాప్ అప్పారావు జమీందారు అయినప్పటికీ నిరాడంబరంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ 40 ఏళ్లుగా నియోజకవర్గంలోని ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొన్నారు.

ఒకప్పుడు టీడీపీ కంచుకోట

టీడీపీ ఆవిర్భావం నుంచి నూజివీడు నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా ఉంది. 1985, 1995, 1999లో ఇక్కడ టీడీపీ అభ్యర్థే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు ఎన్నికల బరిలోకి దిగిన నాటి నుంచి నూజివీడులో ఆయన విజయాలు సాధిస్తూ వస్తున్నారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా, 2014, 2019లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ఆయన విజయం సాధించారు. ఇప్పుడు మూడోసారి వరుసగా గెలిచి చరిత్ర సృష్టించేందుకు ముందుకు సాగుతున్నారు.

నిత్యం ప్రజల మధ్యనే

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి నిత్యం ప్రజల మధ్యనే ఉండి వారి పక్షాన అనేక పోరాటాలు చేయడం ద్వారా ప్రజా మద్దతును కూడగట్టారు.



నూజివీడు మండలం కొన్నంగుంటలో మహిళలు, చిన్నారులతో మేకా ప్రతాప్ అప్పారావు

నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది మంది నాయకులు, కార్యకర్తలను పేరు పెట్టి పిలవగలిగిన నాయకుడు ప్రతాప్ అప్పారావు. ఉదయం 10 నుంచి రాత్రి 11 గంటల వరకు నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేయడం ఆయన దినచర్య. ఆయనను కలవడానికి ఎవ్వరి అనుమతి తీసుకోవాల్సిన పనిలేకుండానే నేరుగా వెళ్లి మాట్లాడవచ్చు. ఇలా ప్రజలకు అత్యంత అందుబాటులో ఉంటూ ప్రజల ఆదరాభిమానాలు పొందారు.

అభివృద్ధిపై చెరగని ముద్ర

నూజివీడు నియోజకవర్గ అభివృద్ధిపై ఎన్ని దశాబ్దాలు గడిచినా మేకా ప్రతాప్ వేసిన ముద్ర అలాగే ఉండిపోతుంది. 2004-2009 మధ్య కాలంలో ఆయన ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో చేసిన అభివృద్ధి పనులు ఎన్నో ఉన్నాయి. ట్రిపుల్ ఐటీ ఏర్పాటు, పట్టణ ప్రజలకు ఎక్కడో 50 కిలోమీటర్ల దూరంలోని కృష్ణానది నుంచి పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించి మంచినీటిని అందించే కృష్ణా జలాల పథకాన్ని తీసుకువచ్చారు. యనమదల, సుంకొల్లు చెరువులతో పాటు నూజివీడు పెద్దచెరువుకు ఎన్నెస్పీ నీటిని తెచ్చేందుకు రెండు ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేశారు. మామిడి పరిశోధనా స్థానాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పండ్ల ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయించారు. అన్ని మండలాల్లో పీహెచ్‌సీలకు శాశ్వత భవనాలను నిర్మించేలా కృషి చేశారు. జిల్లాలోనే అతి పెద్ద కాలనీ అయిన ఎమ్మార్ అప్పారావు కాలనీని ఏర్పాటు చేశారు. నేడు కాలనీలో సుమారు 10 వేల జనాభా నివసిస్తోంది. గత ఐదేళ్ల కాలంలో ఏరియా ఆసుపత్రిలో రూ.21.15 కోట్లతో జీ+3 భవనాన్ని నిర్మించి 300 బెడ్లకు ఆసుపత్రి స్థాయిని పెంచే సదుపాయాలను కల్పించారు. నూజివీడు-విజయవాడ రోడ్డును రూ.30 కోట్లతో విస్తరింప జేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేయించడంతో పాటు దానికి ఏడెకరాల స్థలాన్ని కేటాయించారు. పట్టణంలో రూ.1.80 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు నూతన భవనాలను నిర్మించారు. ఆగిరిపల్లి, నూజివీడు మండలాల్లో మూడు విద్యుత్ ఉప కేంద్రాలను, ఆగిరిపల్లి, రమణక్కపేటల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నూతన భవనాలను నిర్మించారు. నియోజకవర్గంలో 14 వేల మందికి నివేశన స్థలాలు మంజూరు చేయించడంతోపాటు పక్కా గృహాలను సైతం మంజూరయ్యేలా కృషి చేశారు. ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధిని పరుగులు పెట్టించారు. ఇంత అభివృద్ధిని చూసిన నియోజకవర్గ ప్రజలు ఆయన ఏ గ్రామానికి ప్రచారానికి వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారు. ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారు.

వారిది కలెక్షన్ కోసం ఆరాటం

వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు

గంపలగూడెం: తిరువూరులో టీడీపీ అభ్యర్థిని ఎన్నికల కోసం చంద్రబాబు నియమించలేదని, ఎన్నికల అనంతరం కలెక్షన్ కోసం ఇక్కడికి పంపారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల సామిదాసు అన్నారు. వైఎస్సార్ సీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నానితో కలిసి ఆయన గంపలగూడెం, లింగాల, గుళ్లపూడిలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. సాయంత్రం అమ్మిరెడ్డిగూడెంలో స్వామిదాసు రోడ్డుషో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో స్వామిదాసు మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి కొలికిపూడి శ్రీనివాసరావుకు



గంపలగూడెం ప్రచారంలో చిన్నారిని ఎత్తుకున్న కేశినేని నాని, చిత్రంలో స్వామిదాసు

ఈ నియోజకవర్గంతో ఎలాంటి సంబంధం లేదని, ఈ నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తి కొలికిపూడి శ్రీనివాసరావు అని, ఇతను గతంలోనే బీజేపీ వ్యక్తిని, ఆర్యవైశ్యుడిని కొట్టిన దాఖలాలు ఉన్నాయని, ఆ ఘటనలను విజ్ఞత కలిగిన ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. అమరావతిలో ఇప్పటికే కలెక్షన్ చేసిన ఘనత కొలికిపూడిది అని చెప్పారు. స్థానికుడినైన తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

ఎమ్మెల్యే అభ్యర్థి మేకా ప్రతాప్ అప్పారావు

నూజివీడు: నూజివీడు పట్టణంలోని ప్రధాన కూడళ్లు, నియోజకవర్గ సరిహద్దులు తెలియని పెనమలూరు వ్యక్తి ఇక్కడికి వచ్చి చేసేదేమీ ఉండదని, నూజివీడు నియోజకవర్గ అభివృద్ధి స్థానికుడైన తనకే సాధ్యమని వైఎస్సార్ సీపీ నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ప్రధాన వీధుల్లో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని 30 వార్డుల్లో ఆయన తిరుగుతూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రతాప్ మాట్లాడుతూ పెనమలూరులో రెండు ప్రధాన పార్టీలకు పనికి రాక నూజివీడు వచ్చిన వ్యక్తికి పట్టణంలో ఏ వార్డు ఎక్కడుందో తెలియదన్నారు. నూజివీడు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రూ.1,500 కోట్లను సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందించామని వివరించారు. అధికారం కోసం ఓటర్లకు మాయమాటలు చెప్పి మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఆయన మాటలను నమ్మవద్దని ఓటర్లను కోరారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, ఎంపీ అభ్యర్థి అయిన కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, నాయకులు పగడాల సత్యనారాయణ, బసవా వినయ్, మలిశెట్టి బాబి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

చాట్రాయి మండలంలో..

చాట్రాయి: చాట్రాయి మండలం పోతనపల్లి, బూరుగుగూడెంలో శుక్రవారం మేకా ప్రతాప్ అప్పారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా ఎదిగారని చెప్పారు. పేదలకు పథకాలు అందకుండా చంద్రబాబు అడ్డుకున్నారని విమర్శించారు.

ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కారుమూరి సునీల్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఏపీ కో-ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.



నూజివీడు ర్యాలీలో పాల్గొన్న మేకా ప్రతాప్ అప్పారావు



నూజివీడులో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

రమణక్కపేట(ముసునూరు): వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించి వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఎంపీపీ కొండా దుర్గాభవాని అన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం పలు గ్రామాల్లో నేత లు, మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రమణక్కపేట, అక్కిరెడ్డిగూడెం, చింతలవల్లి, చెక్కపల్లి, బలివే, కొర్లగుంట, సూరేపల్లి, కాట్రేనిపాడు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు చెందిన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



రమణక్కపేటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ దుర్గాభవాని, నాయకులు

వైఎస్సార్ సీపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం

చాట్రాయి: సి.గుడిపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డితో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచ్ విస్సంపల్లి ప్రశాంతి, ఉప సర్పంచ్ మందపాటి రఘుపతిరెడ్డి, గంధ్ర యశ్వంత్‌రెడ్డి, పుచ్చకాయల శ్రీనివాసరెడ్డి, విస్సంపల్లి సీతయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

అన్నివర్గాలకు పథకాల లబ్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతిరావు



రెడ్డిగూడెం: పార్టీలకు అతీతంగా అర్హతే ప్రమాణికంగా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. మిట్టగూడెం సెంటర్, రాఘవాపురం, రెడ్డిగూడెం, కొత్తరెడ్డిగూడెం గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం మేలు చేసే జగనన్న ప్రభుత్వాన్ని మరలా గెలిపించాలని కోరారు. కచ్చితంగా అమలు చేసే హామీలనే జగనన్న మేనిఫెస్టోలో పొందుపరిచారన్నారు. సూపర్ సిక్స్ అంటూ అమలు కాని హామీలతో వస్తున్న టీడీపీని తరిమి కొట్టాలన్నారు. ఐదేళ్లపాటు నియోజకవర్గంలో సహజ వనరుల దోపిడీకి పాల్పడిన వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నేడు నీతులు చెబితే నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా కేశినేని నానికి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, సర్పంచ్ మల్లాది రాణి, వివిధ విభాగాల నాయకులు ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, బత్తుల వెంకటేశ్వరరెడ్డి, బత్తుల శ్రీనివాసరెడ్డి, షేక్ గాలీబ్ సాహెబ్, ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి, పైడిమర్ల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ కుప్పిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

సమర్థులైన వారిని ఎన్నుకోవాలి

మైలవరం: రాష్ట్రాన్ని, మన ప్రాంతాన్ని సమర్థవంతంగా పాలించే నాయకులను ఓటర్లు ఎన్నుకోవాలని రిటైర్డ్ డెప్యూటీ తహసీల్దార్ దునకా వరప్రసాద్ అన్నారు. మైలవరం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్, మోస్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో నైపుణ్య శిక్షణ పొందుతున్న మహిళలకు, యువతకు త్వరలో జరుగనున్న ఎన్నికలు, ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించారు. మహిళా చైతన్యం, మొదటిసారి యువత పాత్ర, మహిళా భద్రతకు ప్రాధాన్యత నిచ్చే ప్రభుత్వం తదితర అంశాలపై ఆయన మాట్లాడారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు.

సంక్షేమం, అభివృద్ధే అజెండా

- మళ్లీ రాష్ట్రానికి జగనన్నే ముఖ్యమంత్రి
- వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతిరావు



రాయనపాడు ప్రచారంలో తిరుపతిరావుకు హారతి ఇస్తున్న మహిళలు

ఇబ్రహీంపట్నం: సంక్షేమం, అభివృద్ధే అజెండాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగించారని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుంటుపల్లి, తుమ్మలపాలెం, ఈలప్రోలు గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ/వార్డు సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థతో ప్రతి కుటుంబానికి పాలన చేరువ చేసిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలుపించుకుందామన్నారు. తుమ్మలపాలెంలో మత్స్యకారుల సమస్యలు తెలుసుకున్నారు. రానున్న మన ప్రభుత్వంలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గుంటుపల్లిలో కార్యకర్తల నినాదాల మధ్య రోడ్ షో నిర్వహించారు. వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని చెప్పారు. ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

36 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక..

జగనన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పలు కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేశారు. తుమ్మలపాలెంలో 20 కుటుంబాలు, గుంటుపల్లిలో 16 కుటుంబాలు మొత్తం 36 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌లో చేరారు. వారికి తిరుపతిరావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు జ్యేష్ఠ శ్రీనాథ్, ఎంపీటీసీ జయమ్మ, గ్రామ కన్వీనర్లు చింతల చిట్టిబాబు, కోసూరు వెంకటేష్, మిర్యాల చినరామయ్య, గోగినేని సాంబశివరావు, నందు, బొమ్ము గోపాలకృష్ణ, దొప్పల మేరి, రొయ్యూరు ప్రసాద్ పాల్గొన్నారు.



వెలగలేరులో తిరుపతిరావుని గజమాలతో సత్కరించిన పార్టీ శ్రేణులు

సర్నాలకు ఘన స్వాగతం..

జి.కొండూరు: వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావుకు వెలగలేరు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. విజయవాడ రూరల్ మండలం నుంచి శుక్రవారం సాయంత్రం వెలగలేరు గ్రామంలోకి ప్రవేశించిన తిరుపతిరావుని స్థానిక పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. అనంతరం తిరుపతిరావు ప్రచార రథంపై గ్రామంలో తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

రాయనపాడు(విజయవాడరూరల్): వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే తమకు శ్రీరామరక్ష అని మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రాయనపాడులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా గ్రామ ప్రజలు ఆయనకు స్వాగతం పలుకుతూ అడుగడుగునా బ్రహ్మరథ పట్టారు. వర్షంలోనే ఆయన ప్రచారం కొనసాగించారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, మీ కుటుంబంలో ఒక సభ్యునిగా ఆదరించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి తనను, ఎంపీ అభ్యర్థి కేశినేని నానిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు పోలసాని వాసు, పోలసాని సురేష్, వెలగపూడి మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

వారిది కలెక్షన్ కోసం ఆరాటం

వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు

గంపలగూడెం: తిరువూరులో టీడీపీ అభ్యర్థిని ఎన్నికల కోసం చంద్రబాబు నియమించలేదని, ఎన్నికల అనంతరం కలెక్షన్ కోసం ఇక్కడికి పంపారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల సామిదాసు అన్నారు. వైఎస్సార్ సీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నానితో కలిసి ఆయన గంపలగూడెం, లింగాల, గుళ్లపూడిలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. సాయంత్రం అమ్మిరెడ్డిగూడెంలో స్వామిదాసు రోడ్డుషో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో స్వామిదాసు మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి కొలికిపూడి శ్రీనివాసరావుకు ఈ నియోజకవర్గంతో ఎలాంటి సంబంధం లేదని, ఈ నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తి కొలికిపూడి శ్రీనివాసరావు అని, ఇతను గతంలోనే బీజేపీ వ్యక్తిని, ఆర్యవైశ్యుడిని కొట్టిన దాఖలాలు ఉన్నాయని, ఆ ఘటనలను విజ్ఞత కలిగిన ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. అమరావతిలో ఇప్పటికే కలెక్షన్ చేసిన ఘనత కొలికిపూడిది అని చెప్పారు. స్థానికుడినైన తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



గంపలగూడెం ప్రచారంలో చిన్నారిని ఎత్తుకున్న కేశినేని నాని, చిత్రంలో స్వామిదాసు

తిరువూరు అభివృద్ధికి పటిష్ట ప్రణాళిక

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు

తిరువూరు: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే తిరువూరు నియోజకవర్గ అభివృద్ధికి పటిష్ట ప్రణాళిక అమలు చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు తెలిపారు. శుక్రవారం తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరిగిన ట్రాఫిక్ దృష్ట్యా ప్రతి రోజూ తిరువూరు పట్టణంలో వాహనాల రద్దీని నియంత్రించేందుకు కొత్త రింగ్ రోడ్ నిర్మాణం చేపడతామన్నారు. మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి తిరువూరును స్మార్ట్ సిటీగా రూపొందిస్తామని చెప్పారు. రూ.100 కోట్లతో తిరువూరు నగర పంచాయతీ పరిధిలో సమగ్ర డ్రెయినేజీ నిర్మాణం చేపడతామన్నారు. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని, వ్యవసాయాధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి తిరువూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధాన రహదారులతో తిరువూరు నియోజకవర్గాన్ని అనుసంధానం చేస్తామని, కార్మికుల అభ్యున్నతికి లెదర్ పార్కు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పామాయిల్ రైతులకు అందుబాటులో ప్రాసెసింగ్ పరిశ్రమను స్థాపించడం, అన్ని మండల కేంద్రాల్లో భూగర్భ డ్రెయినేజీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. సాగునీటి చెరువుల అభివృద్ధి, కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు, ఎ.కొండూరు మండలంలో చిన్నతరహా పరిశ్రమల స్థాపన, తిరువూరు పట్టణంలో దేవదాయ భూముల్లో నిర్మించిన భవనాలు, ఇళ్లస్థలాలను నిషేధిత జాబితా నుంచి తొలగించే బాధ్యత తీసుకుంటామన్నారు. తిరువూరులో ఆటోనగర్, విస్సన్నపేటలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు, ఎ. కొండూరులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం కృషి చేస్తానన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నల్లగట్ల స్వామిదాసు

స్థానికులతోనే అభివృద్ధి సాధ్యం

మైలవరం: స్థానికులతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు సతీమణి సర్నాల నాగలక్ష్మి అన్నారు. మైలవరం రాజాపేటలో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా సర్నాల తిరుపతిరావుకు, ఎంపీ అభ్యర్థిగా కేశినేని నానికి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విస్సన్నపేట: వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు, ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీ చేకూర్చాలని కోరారు. మండలంలోని కలగర గ్రామంలో సర్పంచ్ దేశిరెడ్డి రమ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వాసం పుల్లమ్మ, సొసైటీ అధ్యక్షుడు బి. వెంకటరెడ్డి , నాయకులు దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కె. తిరుపతిరావు పాల్గొన్నారు.



మైలవరం రాజాపేటలో ప్రచారం చేస్తున్న సర్నాల నాగలక్ష్మి, ప్రజాప్రతినిధులు

- **ఊటుకూరు(గంపలగూడెం):** అభివృద్ధి, సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని జెడ్పీ మాజీ చైర్మన్ నల్లగట్ల సుధారాణి అన్నారు. వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని విజయాన్ని కోరుతూ ఆమె ఊటుకూరులో ఇంటింటికీ ప్రచా రం చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు ఆలపాటి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఊటుకూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నల్లగట్ల సుధారాణి, నాయకులు